


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
16-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 104

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ముగిసిన మూడోదశ

# పోలింగ్ ప్రచారం

## 17న పోలింగ్... మూ(డ్రో)జులపాటు మద్యం బంద్

## ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

- పంచాయతీల్లో చిత్ర విచిత్రంగా పొత్తులు
- గ్రామం యూనిట్‌గా పార్టీల నిర్ణయాలు
- దూకుడుగా పొత్తులు పెట్టుకున్న బీఆర్ఎస్
- తొలిదశ పాఠంతో రెండో దశలో జాగ్రత్త
- ఎక్కువ చోట్ల బీజేపీతో, కొన్నిచోట్ల సీపీఎంతో..




**రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి.**

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.



## పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

**బిఆర్ఎస్ రెండోవిడతలోనూ అద్భుత ఫలితం**

- కాంగ్రెస్ మోసాలతో ప్రజలు విసుగెత్తారు
- రేవంత్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టం
- పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన కెటిఆర్

2లో

## టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

**నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్**

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

**పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం • కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క**

- ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్న సీతక్క
- పథకం పేరునే కాకుండా ఆత్మను, విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శ
- కేంద్రం నిర్ణయం రాష్ట్రాలను, పేదలను శిక్షించే విధంగా ఉందన్న సీతక్క

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని



2లో



## బిజెపికి ఘోర పరాభవం

- 3911 స్థానాల్లో గెలిచింది 6.5 శాతం
- కేవలం 236 స్థానాల్లోనే విజయం
- రెండు, మూడు జిల్లాల్లోనే ప్రభావం



## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

**హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్**

**నేడు విచారణ జరపనున్న హైకోర్టు**

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.



## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

- జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు
- గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత
- కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం



## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

**ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు**

**అమ్మాన్, ప్రభాత సూర్య :** భారతీయ సంతతి భారత్-జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు.

## తండ్రి కళ్లెదుటే ప్రాణాలు విడిచిన కుమార్తె.. హయత్‌నగర్‌లో విషాదం

**హయత్‌నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థిని మృతి**

**తండ్రితో కలిసి రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన కారు**

**ప్రమాదంలో విద్యార్థిని ఐశ్వర్య మృతి.. తండ్రికి తీవ్ర గాయాలు**

**మహబూబ్‌నగర్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న యువతి**




## కామారెడ్డి జిల్లాలో దారుణం

- గెలిచిన సర్పంచ్ తమ్ముడి దాష్టీకం
- ఓడిన సర్పంచ అభ్యర్థి తదితరులపై ట్రాక్టర్‌తో దాడి
- దాడిలో పలువురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు

# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

## వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు

## నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్‌ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు.

# బిజెపికి ఘోర పరాభవం

**హైదరాబాద్,ప్రభాత సూర్య :**తెలంగాణ పంచాయతీ పోరులో కమలం వాడిపోయింది. తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, మరో 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి పల్లెల్లో మాత్రం పట్టుకోల్పోయింది. గ్రామ పంచాయతీలకు జరిగిన రెండు విడతల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు గెలిచిన సీట్లలో కనీసం సగం కూడా సాధించలేక ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నది. తొలి విడతలో దారుణంగా ఓటమిపాలైన బిజెపి కేవలం 189 పంచాయతీల్లో గెలుపొందింది. రెండో విడతలోనూ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నికలు జరిగిన 3,911 స్థానాల్లో కేవలం 236 స్థానాల్లో (6.5 శాతం) మాత్రమే బిజెపి మద్దతుదారులు విజయం సాధించగలిగారు.ఆదిలాబాద్, మంచిర్యాల మినహా మిగిలిన ఏ జిల్లాలోనూ బిజెపి కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోయింది. రెండు విడతల్లో ఆ పార్టీ కేవలం 435 స్థానాలతో సరిపెట్టుకున్నది. రెండు విడతల్లో స్వతంత్ర అభ్యర్థులు 1,161 స్థానాల్లో గెలుపొందారు. అందులో సగం కూడా బిజెపి కి రాకపోవడం కమలనాథుల దయనీయస్థితికి అద్దంపడుతున్నది. కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గమైన కరీంనగర్‌తోపాటు ఎంపి ఈటల గతంలో ప్రాతినిధ్యం వహించిన హుజూరాబాద్‌లోనూ బిజెపి మద్దతుదారులు ఓటమిపాలవడం చర్చనీయాంశమైంది. మరో ఎంపి రఘునందన్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్‌లో కనీసపోటీ ఇవ్వక పోవడంతో బిజెపి ఉనికి ప్రశ్నార్థకమైంది. బిఆర్‌ఎస్ పని అయిపోయిందని, ప్రత్యామ్నాయం తామేనని ఊదరగొట్టే బిజెపి రాష్ట్ర నేతల మాటలు కేవలం వట్టివేనని రెండు విడతల పంచాయతీ ఎన్నికల ఫలితాలతో ఖరారయిపోయింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 30 శాతానికిపైగా ఓట్లు సాధించడం, 8 సీట్లలో గెలుపొందడం గాలివాటమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముమ్మందు తెలంగాణలో ఆ పార్టీ ప్రభావం నామమాత్రమేని పేర్కొంటున్నారు.

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్–జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్‌ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ

# 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

(మొదటి పేజీ తరువాయి)

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా, "ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

## తండ్రి కళ్లెదుటే ప్రాణాలు విడిచిన కుమార్తె..

# హయత్‌నగర్‌లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో ఈరోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో వైద్య విద్యార్థిని యంసాయని ఐశ్వర్య (22) అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె తండ్రి పాండు తీవ్రంగా గాయపడ్డారు. వైద్యురాలై ప్రజలకు సేవ చేయాలన్న ఆమె కల కల్లలయ్యింది. వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఐశ్వర్య ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతోంది. ఇవాళ ఉదయం హయత్‌నగర్‌లోని ఆర్టీసీ కాలనీ వద్ద తన తండ్రి పాండుతో కలిసి రోడ్డు దాటుతోంది. ఆ సమయంలో వేగంగా వచ్చిన ఓ కారు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రీకూతుళ్లిద్దరూ తీవ్రంగా గాయపడి రోడ్డుపై కుప్పకూలిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఐశ్వర్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్ర గాయాలతో ఉన్న ఆమె తండ్రి పాండుకు మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించారు. ఐశ్వర్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ వివరాలను సేకరిస్తున్నారు. వైద్య విద్యార్థిని మరణంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# పంచాయితీ ఎన్నికలతో కాంగ్రెస్ పతనం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో బీఆర్‌ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుందన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తా చాటిన బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందనిప్పలె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని అన్నారు. ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు.రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు.కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార



పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుంభకోణాలపై అనునిత్యం బీఆర్‌ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుండెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమాజానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి విడిపించే ఈ పోరాటాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. నాడు బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతం అన్నారు. కష్టకాలంలో బీఆర్‌ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా పార్టీ బంగారు బాటలు వేస్తుంది' .



# జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

(మొదటి పేజీ తరువాయి)

రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగళశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్‌ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ పక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్‌ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్‌ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయం గా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచాలి

కార్యదర్శి వికాస్ రాజ్ సోమవారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియతిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజనీర్లను,వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు.రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని, ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్టక్చ్రరల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, 60శాతం ,



ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్స్ 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం శాతం పూర్తయ్యాయని చెప్పారు. 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు. రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ..ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఆయన వెంట ఆర్ అండ్ బి సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఈ.ఈ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,ఆఇఅ ఇన్ఫాస్టక్చ్రర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీ రాములు వర్ధంతి వేడుకలు

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమ చంద్రకాంత్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారి ప్రాణ త్యాగాన్ని గుర్తు చేసుకొని భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కొరకు ఎంతగానో కృషి చేసి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పోరాటం చేశారు అప్పటి ప్రభుత్వం స్పందించక పోవడంతో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారని స్మరించుకున్నారు .కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ , భీమ కిషోర్ కుమార్ , వారణాసి సతీష్ కుమార్ , శ్రీనివాసులు , శంకర్ , యాదగిరి , రాజు ,సుదర్శన్ ,లక్ష్మయ్య , బస్వరాజు , రమణ , విజయ్ , నరహరి , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఓటింగ్ వరకే రాజకీయాలు తర్వాత అంతా ఒకటే

## పార్టీలకు అతీతంగా నా కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహిస్తా

### ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### గ్రామ నూతన సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య వెల్లడి





**ప్రభాత సూర్య, మాడుగులపల్లి ప్రతినిధి:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ప్రత్యర్థులపై పై'చేయి' సాధించారు. మొదటి విడతలో జరిగిన మెజారిటీ స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ హవా రెండవ విడతలోనూ కొన సాగింది. నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండలం, పాములపహాడ్ గ్రామంలో ఆదివారం జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కునుకుంట్ల అంజయ్య యాదవ్ తన ప్రత్యర్థి పై 48 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం అందరికీ తెలిసిందే.. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మొదటిసారి మాట్లాడారు.. మొదటగా నాపై నమ్మకంతో నాకు పార్టీ టికెట్ ఇచ్చిన మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి కి నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాకు అన్ని విధాల స్థాయి శక్తుల అండగా నిలిచి నా గెలుపు కొరకు రాత్రి, పగలు శ్రమించి నా గెలుపుకు ఆస్కారమైన మా గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు గిరి యాదవులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.

**గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

ఓటింగ్ వరకే రాజకీయాలు తర్వాత అందరూ సమానమేనని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.. ఎలాంటి వివక్ష చూపకుండా గ్రామ అభివృద్ధికై పోరాడుతానని, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందే విధంగా చూడడమే నా యొక్క లక్ష్యం అని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు.

**అందరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

నాపై నమ్మకంతో గ్రామ సర్పంచిగా ఓటు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్న అని ప్రతిపాదించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అంటూ ఇలాగే ఐదు సంవత్సరాలు నాకు అండగా నిలవాలని నిలుస్తారని కోరుకుంటున్నాను అని మళ్లీ ఒకసారి గ్రామ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు సీనియర్ నాయకులకు అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు...

# గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తుంది

## 93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సూర్య) :** గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తోందని కొల్లూరు 02, 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. బ్లాక్ లోని 901 నివాసి, సీనియర్ నాయకుడు, బ్లాక్ సభ్యుడు ఫిరోజ్ కుటుంబ సభ్యులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ వేడుకకు జయకుమార్ హాజరై ప్రార్థనలు చేసి ఫిరోజ్ దంపతులను శాలువతో సత్కరించారు. అన్ని మతాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ ఫేస్ 1 ఫేస్ 2 లను ఒకే డివిజన్లో ఏర్పాటు చేయాలి: బల్గూరి రంగారావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 15 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ కు చెందిన ఆల్విన్ కాలనీ డివిజన్లోని ఫేస్ ..01, ఫేస్ ..02ను కలిపి నూతన డివిజన్ గా ఏర్పాటు చేయాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ బల్గూరి రంగారావు స్థానిక నేతలతో కలిసి సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇటీవల డివిజన్ల విభజనలో భాగంగా ఆల్విన్ కాలనీ 246 డివిజన్ గా ఏర్పాటు చేశారు. అయితే ఆల్విన్ కాలనీకి సంబంధించిన ఫేస్ .01 ఇతర డివిజన్లో కలపగా, పేస్.02ను మాత్రం ఆల్విన్ కాలనీ డివిజన్లో ఉంచారు. అయితే ఫేస్ వన్, ఫేస్ టు లతో కలిపి ఆల్విన్ కాలనీ డివిజన్ గా ఏర్పాటు చేయడం ద్వారా పౌర సేవలు సమానంగా అందడంతో పాటుగా పరిపాలన సులభతరంగా మారుతుందని కమిషనర్ కు వివరించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ , ఫేస్ టు లను ఒకే డివిజన్లో ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు సంపత్ రెడ్డి , కృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చౌటకురి బిక్షపతి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15:** నర్సాపూర్ మండలం గూడెం గడ్డ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చౌటకూరి బిక్షపతి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక తను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇల్లు, ఇంటింటికి త్రాగునీరు అందిస్తానని, గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని, 57 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని, గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇవే కాకుండా ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు వచ్చినా గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తానని, ఈనెల 17 వ తేదీన జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.


# నిరు పేదలకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

## టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రభాత సూర్య) :** నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరకంటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అల్లాపూర్ డివిజన్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న గాయత్రి నగర్ డివిజన్ 254 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విధానాలను నచ్చి చేరుతున్న 100 మంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ స్వాగతం పలుకుతు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని స్పష్టం చేశారు. అలాగే దేశంలో ఘనమైన చరిత్రగల పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ (పది లక్షల ఆరోగ్య భీమా), ప్రజా ప్రభుత్వం తరపున డ్వాక్రా మహిళా గ్రూపులకు పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సుల కాంట్రాక్టులు ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాబోయే రోజులలో అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో పాత డివిజన్ల తో పాటు కొత్తగా ఏర్పాటైతున్న 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురుతే నియోజకవర్గం లో ఇంటిగ్రాటెడ్ స్కూల్స్, విద్యా, వైద్యం, స్థానిక సమస్యలు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, కమ్యూనిటీ హాల్స్ ఇతర అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విట్టల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగా రావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, రవి ముదిరాజ, అహమ్మద్, పల్లపు వేణు, జమీల్, రంగారావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** సోమవారం రోజున తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి గురుస్వామి ఆద్వర్యంలో బి కే ఎంక్లేవ్ లోని వారి గృహం నందు వెంకటేశ్వర శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అరుణ్ రెడ్డి ఆశీర్వాదంతో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రణీత్ రెడ్డి కత్తి స్వామి, సంపత్ రెడ్డి గురుస్వామి, శివ గురు స్వామి, సునీల్ రెడ్డి గురుస్వామి, అజయ్ గురుస్వామి, సుభాష్ చంద్రబోస్, చలపతిరావు ముకుంద్ దాస్ సోనీ, సత్తిరెడ్డి, సురేందర్ రెడ్డి సీనియర్, సురేందర్ రెడ్డి జూనియర్, సీనియర్ జర్నలిస్ట్ లు బండి రామకృష్ణ గౌడ్, జెల్ల విజయ్ కుమార్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో స్వాములు, భక్తులు పాల్గొనీ ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్నీ జయప్రదం చేసినందుకు నిర్వాహకులు గురు స్వామి సంతోష్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.

# మక్త మహబూబ్ పేట్ గ్రామంలో విద్యుత్ పోల్స్ పరిశీలన....

**మియాపూర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో గల మక్తా మహబూబ్ పేట్ గ్రామంలో చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు పురాతనమై పక్కకు వంగిపోగా మరో చోట రోడ్డు మధ్యలో ఉందవి ప్రమాదభరితంగా మారాయనీ వీటి స్థానంలో కొత్త పోల్స్ వేయాలని గ్రామస్తులు అధికారులకు పిర్యాదు చేయగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సోమవారం రోజు గ్రామ%శీ% లో పర్యటించి వాటిని పరిశీలించారు. త్వరలోనే వీటిని మారుస్తామని అధికారులు తెలిపినట్లు బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో.లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్ మెన్ పవన్, జాజేరావు శ్రీను, రాము లు పాల్గొన్నారు.





# స్టేట్ ర్యాంకర్లు జీవితంలో స్థిరపడి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

విద్యార్థినిలకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతను ప్రత్యేకంగా ప్రశంసించిన కలెక్టర్

పట్టుదలతో శ్రమిస్తే కోరుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు

ఎం.పి. హెచ్. డబ్ల్యు (ఫిమేల్) పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థిని లను అభినందించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు ఎంపి హెచ్ డబ్ల్యు (ఫిమేల్) పరీక్ష ఫలితాలలో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినులకు మిఠాయిలు పంచి కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయి లో రెండు నాలుగు ఐదు ఏడు ఎనిమిది పదవ ర్యాంకులు జిల్లాస్థాయిలో మొదటి 15 ర్యాంకులు సాధించటంతో పాటు గత మూడేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకుల్ని కైవసం చేసుకోవడానికి విద్యార్థినులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ శ్రీమతి వేల్పుల విజేతను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పేద విద్యార్థినులు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మహిళా ప్రాంగణంలో చదువుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తదనుగుణంగా శ్రమిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని దీనికి ఈ ఫలితాలే తార్కానమని ఆయన కితాబు ఇచ్చారు. ఇంతటితో ఆగకుండా మరింత ప్రతిభ తో ముందుకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాలను సైతం సాధించి తమ కాళ్ళపై తాము నిలబడాలని అభిలాషించారు.

1.జబ్బా పావని –స్టేట్ రెండవ ర్యాంకు
2.మచ్చా శ్రావణి– స్టేట్ నాల్గవ ర్యాంకు
3.దేవత్ సంధ్యవిక –స్టేట్ 5వ ర్యాంక్
4.చిదిం మౌనిక– స్టేట్ 7 వ ర్యాంకు
5.బానోతు కల్పన–స్టేట్ 8 వ ర్యాంకు
6.పగిడిపల్లి రాజేశ్వరి– స్టేట్ 10 వ ర్యాంకు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది నాగ సరస్వతి స్పందన మల్లిక సుదీర్ సుకన్య మౌనిక లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యం

ఆపరేషన్ సిందూర్, వార్–2, ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది




**కూకట్ పల్లి, డిసెంబర్ 15 (ప్రభాత సూర్య) :** వివేకానంద నగర్‌లోని గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ సోమవారం తన వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై వేడుకలను మరింత స్మరణీయంగా మార్చారు. విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా "ఆపరేషన్ సిందూర్", "కలియుగం", "వార్–2, "తల్లిదండ్రుల విలువలు" అనే ఇతివృత్తాలపై నిర్వహించిన థీమ్ ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఆపరేషన్ సిందూర్" ప్రదర్శనలో దేశభక్తి, సైనికుల త్యాగం, జాతీయ భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులు హృద్యంగా ఆవిష్కరించారు. కలియుగం, ఇతివృత్తం ద్వారా నేటి సమాజంలో మారుతున్న విలువలు, మంచిచెడుల మధ్య సాగుతున్న పోరాటాన్ని స్పష్టంగా చూపించారు. "వార్%–%2" ద్వారా యుద్ధాల వల్ల కలిగే విధ్వంసం, నష్టాలు, శాంతి అవసరాన్ని బలంగా ప్రతిపాదించారు. తల్లిదండ్రుల ఇతివృత్తం ఆధారంగా చేసిన ప్రదర్శనలో తల్లిదండ్రుల ప్రేమ, త్యాగం, పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో వారి కీలక పాత్రను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఖురాతుల్ అయెన్ సయ్యదా మాట్లాడుతూ విద్యలో ఉత్తమతతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు.గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి వార్షికోత్సవాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, తల్లిదండ్రులకు తమ పిల్లల విద్యా ప్రయాణాన్ని సమీక్షించుకునే మంచి వేదికగా నిలుస్తాయి అని అన్నారు. వేదికపై తమ పిల్లలు ప్రదర్శించిన ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందం, గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవం గీతాంజలి ఒలింపియాడ్ పాఠశాల అందిస్తున్న సమగ్ర విద్యకు నిదర్శనంగా నిలిచింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి.ఎస్.పి.కె .శ్రీనివాసరావు, దిల్ రమేష్ వారి ఉపన్యాసం తో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మరింత ప్రోత్సహించి అభినందించారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సాదుల్ నగర్ విజయ శివకుమార్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15:** నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సాధుల్ నగర్ విజయ శివకుమార్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తన భార్యను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గతంలో ఐదు సంవత్సరాలు తాను సర్పంచిగా గెలిచి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించానని అన్నారు. అందుకే ఈ నెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన భార్యను గెలిపిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మరింతతెలిపారు. గతంలో తాను ప్రైమరీ స్కూల్, హై స్కూల్ కాంపౌండ్ వాల్స్ నిర్మించానని, అంగన్వాడి భవనానికి కాంపౌండ్ వాల్ నిర్మించానని, సీసీ రోడ్లు వేయించానని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశానని, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటిక, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ కెమెరాలు, వాటర్ సమస్యను పరిష్కరించానని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక తన భార్యను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇల్లు, ఇంటింటికి త్రాగునీరు అందిస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని, 57 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇవే కాకుండా ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు వచ్చినా గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తానని తెలిపారు.ఈనెల 17 వ తేదీన జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తన భార్యను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.




# గెలుపు దిశగా ఆవంచ ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి....

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15 :** నర్సాపూర్ మండలం ఆవంచ స్థానిక ఎన్నికల్లో ఇండిపెండెట్ అభ్యర్థి తిరుపతి రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నాడు గెలిపె లక్ష్యంగా తాను ముందుకు సాగిపోతున్నాడు గతంలో ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్న సమయంలో ఎంపిటిసిగా పనిచేసిన ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. అయితే ఆవంచ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇస్తున్నారు. రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న ఆయనకు పలు పార్టీల నాయకులతో పరిచయాలు ఉండడంతో ప్రభుత్వంలో ఉన్న పార్టీల నాయకులతో కలిసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటున్నారు. ఈనెల 17న జరగబోయే అవంచ గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం:భోగ రాణి శేఖర్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15:** నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ స్థానిక ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన భోగ రాణి శేఖర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కత్తెర గుర్తుపై ఓటు వేసి కాగజ్ మద్దూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన భార్యను గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలను పేదలకు మంజూరు చేయించి అన్ని విధాల ఆదుకున్నానని తెలిపారు. స్మశానవాటిక, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ద్వారా అటు రైతులకు ఇటు ప్రజలకు మేలు జరిగేలా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని ఆయన తెలిపారు. ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి తన భార్య భోగరాణి ని సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

# అడ్డగోలుగా డివిజన్ల విభజన ప్రక్రియ...

జీహెచ్ఎంసీ పరిధిలోకి పలు డివిజన్ల కలుపుతూ ఉన్న డివిజన్లు విభజిస్తూ ఇష్టారీతిగా 300 డివిజన్లు గా విభజించిన కాంగ్రెస్ ప్రభుత్వం..... జనాభా ప్రాతిపదికన విభజించారా లేకా ఓటర్ల జాబితా ప్రకారం విభజించారా ,ఏ ప్రాతిపదికన విభజించారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.... శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : గత కొన్ని రోజుల క్రితం ఓ.ఆర్.ఆర్. లోపల ఉన్న ప్రాంతాలను జీహెచ్ఎంసీ పరిధిలోని తీసుకువస్తూ ఉన్న డివిజన్లు విభజిస్తూ ఇష్టారీతిగా 300 డివిజన్లు విభజిస్తూ డివిజన్ల సరిహద్దులను ప్రకటిస్తూ ఇచ్చిన జీవో పై అభ్యంతరాలను తెలుపుతూ సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ కి మరియు మాజీ శాసనస భ్యులు , బీజేపీ తెలంగాణ డెలిమిటేషన్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ ఎన్వీఎస్-ఎస్ ప్రభాకర్ కి పలు డివిజన్ల విభజన ప్రక్రియ సరిగా చేపట్టలేదని , సరిగా సరిహద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి



అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా అని అడ్డగోలుగా డివిజన్ల విభజించడం సరైన పద్ధతి కాదన్నారు, శేరిలింగంపల్లి డివిజన్ విభజన లో దాదాపు 70,000 ఓటర్లు అలాగే ఉన్నారన్నారు, మసీద్ బండ డివిజన్ 12 బూతులకే పరిమితమైందని, కావున శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహ కల్ప, ఆరంభ టౌన్ షిప్ ,సందయ్య నగర్, సురభి కాలనీ నుండి గోపి చెరువు నాలా మీద నుండి చాకలి చెరువు నాలా మీదగా అరబిందో గ్రేటర్ కమ్యూనిటీ లను మసీద్ బండ డివిజన్ లో కలపాలని, అలాగే బి. కే ఎన్క్లేవ్ డివిజన్ ను మక్త గ్రామస్థుల కోరిక మేరకు మక్త మహబూబ్ పేట్ డివిజన్ గా మార్చాలని కోరామన్నారు,అలాగే మాతృ శ్రీ నగర్ డివిజన్ సరిహద్దుల ఏర్పాటు కూడా గందరగోళంగా ఉందన్నారు, అసలు ఈ డివిజన్ల విభజన ప్రక్రియ జనాభా ప్రాతిపదికన విభజించారా లేకా ఓటర్ల జాబితా ప్రకారం విభజించారా ,ఏ ప్రాతిపదికన విభజించారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, గూగుల్ మ్యాప్ తో డివిజన్లను విభజించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు, విభజన ప్రతిపాదన పెట్టినప్పుడు కనీసం ప్రజల నుండి గాని పొలిటికల్ పార్టీల నుండి గానీ సలహాలు ,సూచనలు తీసుకోవాలి అనే సోయా లేకుండా పోయిందన్నారు, మీరు ఇచ్చిన సరిహద్దుల లో ఏ కాలనీ , ఏ బస్తీ ఏ డివిజన్ పరిధిలోకి వెళుతుందో కనీసం ప్రభుత్వానికైనా తెలుసా అని ప్రశ్నించారు, ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా మీ పార్టీ నీ, మీ ప్రభుత్వాన్ని ప్రక్కకు కూర్చోబెడతారన్నారు. తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని మీరు చేస్తున్న ప్రతి ఒక్కటి గుర్తుపెట్టుకుని అన్నింటికీ ఒక్కరోజు సమాధానం చెబుతారని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి, కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.




# అస్తవ్యస్తంగా కొత్త దివిజన్ ల ఏర్పాటు..

## మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** కొత్త గా ఏర్పడిన డివిజన్ ల ఏర్పాటులో శాస్త్రీయంగా లేకుండా ఉన్నాయని రీకార్డులలో లేని మురికి కాలువలను హద్దులుగా చూపించారు.సుప్రీం కోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా రోడ్ ఉన్నట్టు హద్దులు చూపించారు.కాలనీలను రెండుగా చీల్చి హద్దులుగానిర్ణయించారు.బస్తీలన్నీ ఒక డివిజన్ గా ,కాలనీ లన్నీ ఒక డివిజన్ గా విడదీశారు.ఒక డివిజన్ కు తక్కువ జనాభా,ఒక డివిజన్ కు ఎక్కువ జనాభా ను చూపించారు..అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరిస్తున్నారు.అభ్యంతరం తెలపడానికి కనీసం మాప్ లను కూడా ఇవ్వడం లేదని మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ అస్తవ్యస్థంగా,ప్రజలకు వ్యతిరేకంగా,అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అనుకూలంగా అధికారులు మరియు ప్రభుత్వ తీరును నిరసిస్తూ , డివిజన్ల ఏర్పాటును తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున శేరిలింగంపల్లి స్థానిక నాయకులతో కలిసి జి హెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కి చందానగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ని కలిసి డివిజన్ల ఏర్పాటుకు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి ,రోజా,అల్లావుద్దీన్,గౌస్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వందనం కాంగ్రెస్ పార్టీలో బహిష్కరణల కలకలం

**ఖమ్మం(సూర్య ప్రతినిధి):** సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించిన పలువురు వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.వందనం గ్రామ కాంగ్రెస్ శాఖ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పాశం సంజీవ రెడ్డి ఈ బహిష్కరణ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించారు.వందనం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం నిర్వహించిన కారణంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపారు.ఈ రోజు నుంచే బహిష్కరణకు గురైన వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వారిని బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారిగా గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు.పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేసింది.బహిష్కరణకు గురైనవారు. మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు పాషా కోరిపెల్లి పున్నయ్య షేక్ మొయిన్ ఉన్నారు.



# ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

## :కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉసిరిక పల్లి లక్ష్మి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15:** నర్సాపూర్ మండలం గొల్లపల్లి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉసిరిక పల్లి లక్ష్మి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ నెల 17న గొల్లపల్లి గ్రామపం చాయతీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక నన్ను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇల్లు, ఇంటింటికి త్రాగునీరు అందిస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని, 57 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని లక్ష్మి హామీ ఇచ్చారు. ఇవే కాకుండా ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు వచ్చినా గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తానని తెలిపారు.ఈనెల 17 వ తేదీన



జరగబోయే గొల్లపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# యువకుడిగా మీ ముందుకు వచ్చా... ఆశీర్వదించండి

## గెలిపిస్తే బూడిదపాడు గ్రామ అభివృద్ధికి సైనికుడిలా పని చేస్తా

### బ్యాటు గుర్తుపై ఓటెయ్యండి

**పెబ్బేరు డిసెంబర్ 15 ప్రభాత సూర్య** : చదువుకున్న యువకుడిగా ముందుకు వచ్చానని, తనను గెలిపిస్తే బూడిదపాడు గ్రామ అభివృద్ధికి సైనికుడిలా పనిచేస్తానని పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామపం చాయతీ స్వతంత్ర అభ్యర్థి గూడెం విజయ్ కుమార్ అన్నారు. సోమవారం బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి



చేయాలని, ప్రతి కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ,వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని, అర్హులకు పింఛన్లు, హమాలీలకు ఇన్సూరెన్స్, రైతుల పంటకు గిట్టుబాటు ధర, అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే,వాల్మీకి మహర్షి విగ్రహాల ఏర్పాటు, లైబ్రరీతో పాటు మౌలిక వసతుల కల్పన కోసం నిరంతరం పనిచేయాలని లక్ష్యంతో ముందుకు వచ్చానని ,బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామని అభివృద్ధి చేస్తాను.....

## బోయిని మహేశ్వరి బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి:

ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15 : నర్సాపూర్ మండలం లింగాపూర్ స్థానిక ఎన్నికలలో భాగంగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి బోయిని మహేశ్వరి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. లింగాపూర్ సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరిస్తానని,సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారం చేస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేస్తానని, 57 సంవత్సరాలు నిండిన మహిళలకు పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, గ్రామంలో మురికి కాలువల నిర్మాణం చేస్తానని, ఈనెల 17న జరగబోయే లింగాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను సర్పంచిగా గెలిపించవలసిందిగా ఆమె ప్రజలను అభ్యర్థించారు.



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో .. సోషల్ మీడియా వారియర్ శ్రీకాంత్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15 :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరబాద్ లోని టి ఆర్పీ పార్టీ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కంకోల్ గ్రామంలో పార్టీ నాయకులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ శ్రీకాంత్ ముదిరాజ్‌ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు.అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకాంత్ ముదిరాజ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఎల్లప్పుడూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ సోషల్ మీడియా కన్వీనర్ హర్ష, ఆకాష్, కంకోల్ గ్రామం ఉప సర్పంచ్ శివకుమార్, ప్రభు, నరేష్, సాయికుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిఆర్పి పార్టీ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ ఆకుల మనోజ్, యువజన విభాగం అధ్యక్షుడు చందశేఖర్, టీఆర్పీ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా.....

ఉప్పలపు శకుంతల లక్ష్మీ నరసయ్య




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15:** నర్సాపూర్ మండలం లింగాపూర్ స్థానిక ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఉప్పలపు శకుంతల లక్ష్మీ నరసయ్య గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఉంగరం గుర్తుపై ఓటు వేసి లింగాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన భార్యను గెలిపించాలని లక్ష్మీ నరసయ్య ఓటర్లను అభ్యర్థించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలను పేదలకు మంజూరు చేయించి అన్ని విధాల ఆదుకున్నానని తెలిపారు. స్మశానవాటిక, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ద్వారా అటు రైతులకు ఇటు ప్రజలకు నీటి ఎద్దడి తీర్చేలా బిఆర్ఎస్ ప్రభుత్వం మేలు చేసిందని ఆయన తెలిపారు. ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి తన భార్య ఉప్పలపు శకుంతలను సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## గంజాయి కేసులో నలుగురికి పదేళ్ల జైలు శిక్ష..

ఒక్కొక్కరికి రూ. లక్ష జరిమానా.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15 :** 2019లో 160 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ సంగారెడ్డి ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడిన నలుగురికి సోమవారం అడిషనల్ డిస్టిక్ట్ మెజిస్ట్రేట్ పదేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. వివరాల్లోకి వెళితే 2019లో 160 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నటువంటి పోలగోని నిఖిల్, పవర్ శ్రీనివాస్, పవర్ సంతోష్, రాథోడ్ శ్రీకాంత్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసును సీఐలు మోహన్ కుమార్, రమేష్ రెడ్డి, ఎస్సైలు రాజు,కేఎం విశ్వనాథులు పట్టుకున్నారు. నిందితులను గంజాయిని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్ సిఐ గా మధుబాబు కేసు నమోదు చేసి షార్జ్ షీట్ వేశారు. ఈ కేసులో పూలగోని నిఖిల్ నల్లగొండ, పవర్ శ్రీనివాస్, పవార్ సతీష సంగారెడ్డి, రాథోడ్ శ్రీకాంత్ బీదర్ కర్ణాటక చెందిన నలుగురికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ సోమవారం న్యాయమూర్తి తీర్పు వెలువరించారని పబ్లిక్ పాసిక్యూటర్ రాజేశ్వర్ తెలిపారు. గంజాయి కేసులో నలుగురికి పదేళ్లపాటు జైలు శిక్ష పడడా నికి పనిచేసిన ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాస్ ఖాసీం మెదక్ డిప్యూటీ కమిషనర్ జై హరికిషన్ సంగారెడ్డి ఎక్సైజ్ సూపరెంటెంట్ శ్రీనివాసరావు లు అభినందించారు.

## మూడవ విడత పోలింగ్ సిబ్బంది కేటాయింపు

జిల్లా ఎన్నికల అధికారి మరియుకలెక్టర్ పి ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 15 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడతలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సమక్షంలో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఏకగ్రీవం అయిన వాటిని మినహాయిస్తూ, ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మిగిలిన గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకుకేటాయించారు.అదేవిధంగామైక్రో అబ్జర్వర్ల నుర్యాండమేషన్ ద్వారా కేటాయించారు.ఈ ప్రక్రియలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ , మ్యాన్ పవర్ నోడల్ అధికారి, డిఇఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బాలుడి కాదూ... అందెశ్రీ విగ్రహమే పెట్టాలి

**తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీయకూడదు**

**ఆయన మంచి గాయకుడు కానీ తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని గాయపరిచాడు**

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి తెలంగాణ ఔన్నత్యాన్ని కాపాడాలి**

**అరెస్టు చేసిన వాళ్లని బేషరతుగా విడుదల చేయాలి**

**లేకుంటే చరిత్ర హీనులుగా మారుతారు**

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** ఎక్కడైతే బాలు విగ్రహం పెట్టాలనుకుంటున్నారో అక్కడ తెలంగాణ సహజ కవి అందెశ్రీ విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంలో సమంజస నిర్ణయం కోసం మంచి ఆలోచన చేయాలని తెలంగాణ ఔనత్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఆందోళన తలపెట్టి నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులను అరెస్టు చేయడం సరి కాదన్నారు. ఆయన బాలసుబ్రమణ్యం మంచి గాయకుడే కాని తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని గాయపరచిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయాడని ఆయన విగ్రహం తెలంగాణ గడ్డపై ఏర్పాటు క్షంతవ్యం కాదని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించే విషయంలో బాలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గమనంలో తీసుకోవాలని తెలిపారు. ఆంధ్ర వలసవాదుల అహంకారం బాలసుబ్రహ్మణ్యం మాటలలో వ్యక్తమైదని విమర్శించారు. గతంలోనే ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల కు చేసిన హామీలను అమలు పరచకుండా కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి ఈ తప్పును సరి చేయకుండా మరో తప్పు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు.తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ తెలంగాణ ప్రజల అస్తిత్వాలను దెబ్బతీసిన బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటు చేయాలని నిశ్చయం ప్రతికూల పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు.ఇప్పటికైనా బాలు విగ్రహం ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకొని తెలంగాణ సహజ కవి అందెశ్రీ విగ్రహం ను ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టలను కాంగ్రెస్ పార్టీ పరువును కాపాడేందుకు తెలంగాణ ఉద్యమకారులు మద్దతు పలికిన విషయాన్ని మర్చిపోయి ఒక ఆంధ్ర వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేసే అంశంలో జూబ్లీహిల్స్ ఎన్నికను తెలంగాణ ఉద్యమకారుల పాత్రను విస్మరించడం అంటే తెలంగాణ పట్ల తెలంగాణ ప్రజల విషయంలో తెలంగాణ ద్రోహిగా మారడమే అని దుయబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని ఉపాసమహరించుకోని పక్షంలో ఇదేవిధంగా ముందుకు పోవాలనుకుంటే తెలంగాణ ప్రజలతోపాటు తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఆత్మ బలిదానాలు చేసిన కుటుంబాలు దీనిపై ఒక కార్యాచరణాన్ని రూపొందించి ఉద్యమిస్తాయని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య తన ప్రకటనలో పేర్కొన్నారు.

# లీడర్ కావాలంటే మానవత్వం ఉండాలి

**నిజమైన నాయకుడు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని గెలిపించండి**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**






**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 15( ప్రభాత సూర్య):** లీడర్ కావాలంటే ప్రజలల్లో మానవత్వం ఉండాలి అది ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రచార ర్యాలీని ప్రాచీన శివాలయం నుండి స్థానిక చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ ఉంగరం గుర్తు పై ఓటు వేసి ఉప్పల విజయలక్ష్మి గెలిపించాలని కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు ఎత్తిచూపుతో వారు మళ్ళీ స్థానిక ఎన్నికల బరిలో ప్రజలను మభ్య పెడుతూ వస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మనం అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధికి ప్రభుత్వము నుండి పూర్తి సహకారం లభిస్తుందని ప్రజలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్ చందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు దేశిడి నరేందర్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గౌని గాలయ్య, మోగుదాల శంకరయ్య గౌడ్, పందుల యాదగిరి గౌడ్, రాచకొండ రమేష్ బాబు, సూరపల్లి వెంకటేష్, వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం


**వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు**

**నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్**



రాజన్నసిరిసిల్ల: రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ÷నాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపో యారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యే లు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు.

# ఈవీ బ్యాటరీలకు భారీ డిమాండ్



భారత్‌లో ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీ (ఈవీ బ్యాటరీ) డిమాండ్ వచ్చే ఏడేళ్లలో గణనీయంగా పెరనుందని కస్టమైజ్డ్ ఎనర్జీ సొల్యూషన్స్ (సీఈఎస్) సంస్థ అంచనా వేసింది. 2025లో ఈవీ బ్యాటరీ డిమాండ్ 17.7 గిగావాట్ హవర్ (జీడబ్ల్యూహెచ్) ఉండగా, 2032 నాటికి 256.3 గిగావాట్లకు చేరుకోనున్నట్టు తెలిపింది. ఏటా 35 శాతం కాంపౌండెడ్ వృద్ధి (సీఏజీఆర్) ఈ రంగంలో నమోదు కావొచ్చని అంచనా వేసింది. ఇంధన ధరలు పెరుగుతుండడం, ఎలక్ట్రిఫికేషన్‌ను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తుండడం, వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్, ఎప్పటికప్పుడు కొత్త మోడళ్లు విడుదల అవుతుండడం, విధానపరమైన మద్దతు అన్నీ కలసి ఈవీ మార్కెట్ భారీ వృద్ధికి అనుకూలిస్తున్నట్టు తన నివేదికలో సీఈఎస్ వివరించింది. "భారతదేశ ఎలక్ట్రిక్ వాహన విప్లవానికి బ్యాటరీ కెమిస్ట్రీ పురోగతులు కీలకమైనవి. ఎల్‌ఎఫ్‌పీ జెన్ 4, సోడియం అయాన్ టెక్నాలజీ ఆవిష్కరణలు కేవలం సాంకేతికపరమైన పురోగతులే కాదు. ఎలక్ట్రిక్ వాహనాలను మరింత అందుబాటు ధరలకు తీసుకొచ్చే సంచలనాలు. సురక్షితమైన, ఒక్కచార్జ్‌తో మరింత దూరం ప్రయాణించేందుకు వీలు కల్పిస్తాయి"అని సీఈఎస్ ఎండీ వినాయక్ వలింబే తెలిపారు. ఎల్‌ఎఫ్‌పీ జెన్4 సెల్స్ అన్నవి ఇప్పుడు 300 వాట్‌హవర్/కిలోని అధిగమించాయంటూ.. ఎక్కువ దూరం ప్రయాణించేందుకు, ధరలు తగ్గేందుకు అనుకూలిస్తాయ ఈ నివేదిక తెలిపింది.

సవాళ్లను అధిగమించాలి..

భారత్ తన ఎలక్ట్రిఫికేషన్ (ఎలక్ట్రిక్ వాహనాలకు మళ్లడం) లక్ష్యాలను సాధించేందుకు వీలుగా పరిశ్రమతో సహకారం, బలమైన బ్యాటరీ ఎకోసిస్టమ్ ఏర్పాటు, వ్యూహాత్మక పెట్టుబడుల సవాళ్లను అధిగమించేందుకు విధానపరమైన జోక్యం అవసరమని సీఈఎస్ నివేదిక సూచించింది. బ్యాటరీల్లో వినియోగించే కీలక ముడి పదార్థాలను, ఖనిజాలపై చైనా నియంత్రణలు.. భారత్‌లో గిగాఫ్యాక్టరీల నిర్మాణాన్ని నిదానింపజేయొచ్చని, సరఫరా వ్యవస్థ రిస్క్‌లకు దారితీయొచ్చని హెచ్చరించింది. అధిక ఆరంభ పెట్టుబడులకుతోడు, దేశీయంగా ఖనిజ నిల్వలు పరిమితంగా ఉండడం భారత స్వావలంబన లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొంది.



# ప్రియం కానున్న బెంజ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 12: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్ బెంజ్ కూడా వాహన ధరలను పెంచబోతున్నట్టు ప్రకటించింది. జనవరి నుంచి అన్ని రకాల వాహన ధరలను 2 శాతం వరకు సవరిస్తున్నట్టు వెల్లడించింది. యూరోతో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోవడంతో సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా వాహన ధరలను పెంచాల్సివస్తున్నదని పేర్కొంది. ప్రస్తుతం రూపాయి-యూరో విలువ 100కి పడిపోయింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు కూడా అధికమడం కూడా ధరల పెంపునకు ప్రధాన కారణాలని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# ప్యాసింజర్ వాహన అమ్మకాల్లో 19% వృద్ధి

## వాహన తయారీదారుల సంఘం సియామ్ వెల్లడి



ముంబై: పండగ సీజన్ తర్వాత కూడా ప్యాసింజర్ వాహనాలకు (కార్లు, ఎస్‌యూవీలు, వ్యాన్లు) డిమాండ్ కొనసాగింది. ఈ నవంబర్‌లో కంపెనీల నుంచి డీలర్లకు మొత్తం 4,12,405 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలు సరఫరా అయ్యాయి. గతేడాది ఇదే నవంబర్‌లో సరఫరా 3,47,522తో పోలిస్తే ఇది 19% అధికంగా ఉందని భారత వాహన తయారీదారుల సంఘం సియామ్ తెలిపింది. కార్ల తయారీ అగ్రగామి మారుతీ సుజుకీ సరఫరా 1,41,312 నుంచి 21 % పెరిగి 1,70,971 యూనిట్లకు చేరింది. మహీంద్రా అండ్ మహీంద్రా 56,336 యూనిట్లను సరఫరా చేసింది. ఇదే నవంబర్‌లో హ్యుందాయ్ మోటార్ ఇండియా డీలర్లకు 50,340 యూనిట్లను పంపిణీ చేసింది. చక్రవాహనాల పంపిణీలో 21% వృద్ధి నమోదైంది. ఈ నవంబర్‌లో మొత్తం సరఫరా 16,04,749 యూనిట్ల నుంచి 19,44,475 చేరింది. మోటార్‌సైకిల్ విభాగంలో 11,63,751 యూనిట్లు, స్కూటర్ల విభాగంలో 7,35,753 యూనిట్ల సరఫరా జరిగింది. అయితే మోపెడ్ సిగ్మెంట్‌లో 2% క్షీణత నమోదైంది. మొత్తం 45,923 యూనిట్ల నుంచి 44,971 యూనిట్లకు పరిమితమయ్యాయి. త్రీ వీలర్స్ అమ్మకాలు 21% వృద్ధితో 71,999 యూనిట్లుగా నమోదయ్యాయి. "పండుగ డిమాండ్ కొనసాగింపు, కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ 2.0 సంస్కరణ దన్ను భారతీయ ఆటో పరిశ్రమ నవంబర్‌లోనూ అమ్మకాల జోరును కనబరించింది. ప్యాసింజర్, టూ వీలర్స్, త్రీ వీలర్స్ విభాగాలకు సంబంధించి ఈ ఏడాదిలో నవంబర్ అత్యధికంగా అమ్ముడైన నెలగా రికార్డు సృష్టించింది. ప్రజారంజకనమైన ప్రభుత్వ సంస్కరణలు, మెరుగుపడుతున్న మార్కెట్ సెంటిమెంట్‌తో వచ్చే ఏడాది (2026)లోనూ ఇదే వృద్ధి నమోదవుతుందని పరిశ్రమ ఆశాభావంతో ఉంది" అని సియామ్ డైరెక్టర్ రాజేశ్ మీనన్ తెలిపారు.

# జియో లేటెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్: యూజర్లకు పండగే!

రిలయన్స్ జియో తన కొత్త ప్రీపెయిడ్ టారిఫ్ పోర్ట్‌ఫోలియోను "హ్యాపీ న్యూ ఇయర్ 2026" ప్లాన్‌లను ఆవిష్కరించింది. ఇందులో నెల రోజుల ప్లాన్, ఏడాది ప్లాన్ రెండూ ఉన్నాయి. ఈ కొత్త రీఛార్జ్ ప్లాన్స్ వివరాలు ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. ఏడాది పాటు రీఛార్జ్ కావాలనుకునే వారి కోసం రిలయన్స్ జియో ఈ ప్లాన్ పరిచయం చేసింది. రూ. 3599లతో రీఛార్జ్ చేసుకుంటే.. 365 రోజులు చెల్లుబాటు అవుతుంది. రోజుకు 2.5 జీబీ 5జీ డేటా, 100 %ూమీా%లు, అపరిమిత కాల్స్ పొందవచ్చు. అదనంగా గూగుల్ జెమిని ప్రో ప్లాన్‌కు 18 నెలల ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను పొందవచ్చు.

**సూపర్ సెలబ్రేషన్ మంత్లీ ప్లాన్**

సూపర్ సెలబ్రేషన్ మంత్లీ ప్లాన్ పేరుతో 500 రూపాయల రీఛార్జ్ ప్లాన్ కూడా జియో ప్రకటించింది. ఇది 28 రోజుల చెల్లుబాటు ఉన్నప్పటికీ.. రోజుకు 2జీబీ డేటా, 100 SMS\T, అపరిమిత కాల్స్ పొందవచ్చు. అదనంగా ఓటీటీ ప్రయోజనాలు (యూట్యూబ్ ప్రీమియం, జియో హాట్‌స్టార్, సోని లివ్, జీ5 మొదలైనవి) లభిస్తాయి. యాన్యువల్ ప్లాన్ మాదిరిగానే 18 నెలల ఉచిత గూగుల్ జెమిని ప్రో ప్లాన్ కూడా పొందవచ్చు. ఫ్లెక్సీ ప్యాక్ పేరుతో.. 103 రూపాయల రీఛార్జ్ ప్లాన్ కూడా తీసుకొచ్చింది. దీని వ్యాలిడిటీ 28 రోజులు మాత్రమే. అయితే ఇందులో కేవలం డేటా మాత్రం లభిస్తుంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకున్న వినియోగదారుడు.. హిందీ, ఇంటర్నేషనల్, ప్రాంతీయ ప్యాక్‌లలో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది.

# స్టేట్ బ్యాంకు శుభవార్త.. అప్పు తీసుకున్నోళ్లకు..

తమ బ్యాంకులో అప్పు తీసుకున్నోళ్లకు ప్రభుత్వ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. కేంద్ర బ్యాంకు ఆర్బీఐ ఇటీవల రెపో రేటును తగ్గించిన తరువాత, ప్రధాన బ్యాంకులు ఈ ప్రయోజనాలను వినియోగదారుల కు బదిలీ చేసే పనిలో ఉన్నాయి. తాజాగా ఎస్‌బీఐ కూడా తన కీలక రుణ రేట్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది.ఇందులో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్), ఎక్స్‌టర్నల్ బెంచ్మార్క్ లెండింగ్ రేట్ (ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేట్ (ఆర్ఎల్ఎల్ఆర్), బెంచ్మార్క్ ప్రైమ్ లెండింగ్ రేట్ (బీపీఎల్ఆర్), బేస్ రేట్లో కోతలు ఉన్నాయి. డిసెంబర్ 15 నుండి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. మారిన వడ్డీ రేట్లతో ఈ బ్యాంకులో రుణ గ్రహీతలకు వడ్డీ భారం తగ్గనుంది. నెలవారీ వాయిదాలు (%జువీ×%) తగ్గుతాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల రెపోరేటు అంటే వాణిజ్య బ్యాంకులకు తాత్కాలికంగా ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్ల తగ్గించింది. దీంతో ఇది 5.25 శాతానికి తగ్గింది. వృద్ధికి తోడ్పడటానికి ఈ ఏడాది నాల్గవసారి కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించాలని గత వారం ఆర్‌బీఐ విధాన కమిటీ నిర్ణయం తీసుకుంది.

**సవరించిన ఎంసీఎల్ఆర్ రేట్లు**

చాలా రిటైల్ రుణాలకు కీలకమైన ఎంసీఎల్ఆర్ రేటును అన్ని కాలపరిమితిలలోనూ ఎస్‌బీఐ తగ్గించింది. ఓవర్‌నైట్, ఒక నెల రేట్లు 7.90% నుండి 7.85%కి తగ్గాయి. మూడు నెలల ఎంసీఎల్ఆర్ 8.30 శాతం నుంచి 8.25 శాతానికి రాగా, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతం నుంచి 8.60 శాతానికి తగ్గింది. అనేక గృహ, వాహన రుణాలకు ఉపయోగించే క్లిష్టమైన ఒక సంవత్సరం కాలపరిమితి రుణ రేటు 8.75% నుండి 8.70%కి దిగొచ్చింది. ఇక రెండేళ్ల టెన్యూర్ రుణాలపై 8.80% నుండి 8.75%, మూడేళ్ల కాలపరిమితి లోన్లపై 8.85 % నుండి 8.80 శాతానికి వడ్డీని ఎస్‌బీఐ సవరించింది.

**ఈబీఎల్ఆర్, ఆర్ఎల్ఎల్ఆర్ కోతలు**

క్రెడిట్ రిస్క్ ప్రీమియం బ్యాంక్ స్ప్రెడ్ (%దీూ్రా%)తో కూడిన ఈబీఎల్ఆర్‌ను ఎస్‌బీఐ 8.15% నుండి 7.90%కి తగ్గించింది. ఆర్బీఐ రెపో రేటుతో నేరుగా ముడిపడి ఉన్న ఆర్ఎల్ఎల్ఆర్ 7.75% ం %జ్రా% నుండి 7.50% +CRP కి దిగొచ్చింది. ఫలితంగా రుణగ్రహీతలు తమ రిస్క్ ప్రొఫైల్ ఆధారంగా ఈఎంఐలలో తగ్గింపులను చూస్తారు.

# పసిడి ధర మరింత పెరుగుతుందా?

బంగారం ధరలు అదే పనిగా ర్యాలీ చేస్తుండం తప్పకుండా ఆకర్షిస్తుంది. అవును బంగారం ధరలు ఇటీవలి కాలంలో గణనీయమైన రాబడిని ఇచ్చాయి. కానీ, ఇంకెంత పెరుగుతుందన్నది సమాధానం లేని ప్రశ్నే అవుతుంది. ఏ అసెట్ క్లాస్‌కు అయినా ఇదే వర్తిస్తుంది. కనుక దీనికి బదులు మీ పెట్టుబడుల్లో బంగారాన్ని చేర్చుకోవడం వల్ల ఒనగూరే ప్రయోజనాలనే పరిగణనలోకి తీసుకోవాలి. అనిశ్చితుల్లో బంగారం మంచి పనితీరు చూపిస్తుంటుంది. ద్రవ్యోల్బణం పెరిగినప్పుడు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో లేదా ఈక్విటీ మార్కెట్లు ఆటుపోట్లను ఎదుర్కొంటున్న తరుణంలో బంగారం ధరలు పెరుగుతుంటాయి. అలాంటి అనిశ్చితులన్నీ సర్దుకుని, ఆర్థిక వ్యవస్థలు మంచి పనితీరు చూపిస్తుంటే అప్పుడు బంగారం పనితీరు పరిమితం అవుతుంది. గత 15 ఏళ్లలో బంగారం ఏటా 10 శాతం రాబడిని అందించింది. వివిధ రంగాలు, పరిమాణంతో కూడిన కంపెనీల్లో ఇన్వెస్ట్ చేసే ఫ్లెక్సీక్యాప్ ఫండ్స్ ఇదే కాలంలో ఏటా ఇచ్చిన రాబడి 12 శాతంగా ఉంది.రాబడిలో వ్యత్యాసం స్వల్పమే అయినప్పటికీ దీర్ఘకాలంలో కాంపౌండింగ్ కారణంగా చెప్పుకోతగ్గంత అదనపు నిధి సమకూరుతుంది. ఈక్విటీలు అన్నవి వ్యాపారాల్లో వాటాలను అందిస్తాయి. అవి సంపదకు వీలు కల్పిస్తాయి. బంగారం కేవలం నిల్వ ఉంచుకునే సాధనమే. కనుక ఇన్వెస్టర్లు తమ ప్రాధాన్యతలకు అనుగుణంగా మొత్తం పెట్టుబడుల్లో 10 శాతం వరకు బంగారానికి కేటాయించుకోవచ్చు.

# గ్లోబల్ సమ్మిట్‌తో రియల్ మార్కెట్ రైజింగ్

## విజన్ డాక్యుమెంట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం

## నివాసం, పర్యాటకం, గిడ్డంగులు, డేటా సెంటర్లలో పెట్టుబడులకు అవకాశం

## ఫ్యూచర్ సిటీ, మూసీ మాస్టర్ ప్లాన్స్ తర్వాతే పెట్టుబడులపై స్పష్టత



అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ రూపంలో ప్రభుత్వం తీసుకున్న చొరవ ప్రశంసనీయం. రియల్ ఎస్టేట్‌కు జీవం.. ఉపాధి.. ప్రస్తుతం తరుణంలో ఈ ప్రాథమిక అంశంపై ప్రభుత్వం దృష్టిసారించడం కీలకం. విజన్ డాక్యుమెంట్‌తో ప్రభుత్వ దీర్ఘకాల విజన్‌పై స్పష్టత ఇవ్వడంతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నెలకొంటోంది. జాయింట్ వెంచర్లు, విదేశీ పెట్టుబడి అవకాశాలు పెరుగుతాయి. కొత్త ప్రాజెక్ట్‌లు, అనుమతుల్లో వేగం, పాలసీలతో సెంటిమెంట్ బలపడుతుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్‌లో తయారీ, ఐటీ, ఫార్మా వంటి రంగాలే కాదు సినిమా, క్రీడలు, సెమీ కండక్టర్లు, అంతరిక్షం, జీవ ఉత్పత్తులు, జీవ వైవిధ్యం వంటి అన్ని రంగాలతో సమగ్రంగా ఉంది. దీంతో నివాస, ఆఫీసు స్పేస్‌లోనే పర్యాటకం, క్రీడలు, గిడ్డంగులు, డేటా సెంటర్ల వంటి ఇతర రియల్టీ మాధ్యమాలలో కూడా పెట్టుబడి అవకాశాలు ఏర్పడ్డాయి.

**వెస్ట్ టు సౌత్..**

నగర రియల్టీ మార్కెట్‌లో ఇప్పటి వరకు వెస్ట్ హైదరాబాద్‌దే ఆధిపత్యం. బహుళ జాతి ఐటీ, ఆర్థిక సంస్థలు, డేటా సెంటర్లు పశ్చిమంలో కేంద్రీకృతమై ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. అలాగే ఈ ప్రాంతానికి శంషాబాద్ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్‌కు సులువైన కనెక్టివిటీతో పాటు విశాలమైన రహదారులు, మెరుగైన మురుగునీటి వ్యవస్థ, తాగునీరు, నిరంతరం విద్యుత్ వంటి మెరుగైన మౌలిక సదుపాయాలున్నాయి. దీంతో బహుళ అంతస్తుల నివాస, వాణిజ్య సముదాయాలు, అంతర్జాతీయ విద్యా, వైద్యం, వినోద సంస్థలకు డిమాండ్ ఏర్పడింది. ఫలితంగా రాయదుర్గం, కోకాపేట, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, గచ్చిబౌలి, మాదాపూర్ వంటి వెస్ట్ హైదరాబాద్‌లో భూములు హాట్‌కేక్‌లుగా మారాయి. ప్రభుత్వం నిర్వహించే వేలంలోనే ఎకరం రూ.వందల కోట్లు పలుకుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి ఖరీదైన ప్రాంతంలో సామాన్య, మధ్యతరగతికి సొంతిల్లు కలే. ఇలాంటి సమయంలో ప్రభుత్వం కొత్త ప్రాంతానికి అభివృద్ధిని విస్తరించడం హర్షించదగిన పరిణామం. నగరానికి దక్షిణ భాగమైన శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారి మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించింది. దీంతో గ్రీన్‌ఫీల్డ్ నెట్ జీరో సిటీ పరిసర ప్రాంతాలలో మౌలిక వసతులు మెరుగవుతాయి. ఫలితంగా నివాస, వాణిజ్య సముదాయాలు వెలుస్తాయి. సామాన్య, మధ్యతరగతి వర్గాల ప్రజలు అందుబాటు ధరల్లోనే సొంతింటి కలను సాకారం చేసుకునే వీలు ఏర్పడుతుంది. ఏ ప్రాజెక్ట్‌కైనా బృహత్ ప్రణాళిక(మాస్టర్ ప్లాన్) కీలకం. రాష్ట్రాభివృద్ధిని మార్చే కీలక ప్రాజెక్టలలో భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం కీలకమని పదే పదే ప్రభుత్వం చెబుతోంది. అలాంటి కీలకమైన ప్రాజెక్ట్‌లకు మాస్టర్ ప్లాన్ వస్తేనే పెట్టుబడులపై స్పష్టత వస్తుంది. డెవలపర్లు, పెట్టుబడిదారులు ఎవరికైనా సరే మాస్టర్ ప్లాన్‌లో ఏ జోన్ ఎక్కడ వస్తుంది? బహుళ వినియోగ జోన్ ఏరియా ఎంత? వంటి కీలక అంశాలను పరిగణలోకి తీసుకొనే ముందడుగు వేస్తారు.



## నాగచైతన్య మైథలాజికల్ టైటిల్‌తోనే భారీ హైప్!

తండేల్ సూపర్ హిట్ తర్వాత అక్కినేని హీరో నాగచైతన్యఛీఘ్రుఘ డైరెక్టర్ కార్తీక్ దండుతో జతకట్టారు. వీరిద్దరి కాంబోలో మైథలాజికల్ థ్రిల్లర్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం చైతూ కెరీర్‌లో 24వ మూవీ కాగా.. ప్రస్తుతం ఎన్‌సీ24 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్నారు. ఈ మూవీలో చైతూ సరసన సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గాల కనిపించనుంది.%అయితే ఇవాళ చైతూ బర్త్ డే కావడంతో మేకర్స్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. చైతూ మూవీ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాకు వృషకర్మ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ మేరకు నాగచైతన్య పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. ఈ పోస్టర్ చైతూ ఫ్యాన్స్‌న విపరీతంగా ఆకట్టుకుంటోంది.



## ఎఐ మార్ఫింగ్ ఫోటోలతో నష్టం

### ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్

తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ




## చిన్ని చిన్ని గుండెలోన..

యువహీరో కిరణ్ అబ్బవరం నిర్మాణ భాగస్వామ్యంలో రూపొందుతున్న చిత్రం 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి వి.మునిరాజు దర్శకుడు. ఈ చిత్రం త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. గ్రామీణ నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా ఇది. శనివారం ఈ చిత్రంలోని 'చిన్ని చిన్ని గుండెలోన' అనే పాటను విడుదల చేశారు. ఆహ్లాదకరమైన పల్లె వాతావరణంలో మెలోడీ ప్రధానంగా సాగిందీ గీతం. వంశీకాంత్ రేఖన స్వరపరచిన ఈ పాటకు సనారే సాహిత్యాన్నందించారు. హరిణి ఇవటూరి, పవన్‌కల్యాణ్ ఆలపించారు. ప్రేమలోని మధురభావాలకు అద్దంపడుతూ ఈ పాట ఆకట్టుకునేలా ఉంది. ప్రదీప్ కొట్టె, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్, సత్యనారాయణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వంశీకాంత్ రేఖన, నిర్మాత: కిరణ్ అబ్బవరం, రచన, ఎడిటింగ్, దర్శకత్వం: వి.మునిరాజు.

## అందాల మీనా రెండో పెళ్లి ఎప్పుడు.. ఎట్టకేలకి క్లారిటీ వచ్చినట్టేనా?

సౌత్ సినీ పరిశ్రమలో అందం, అభినయంతో ప్రేక్షకులని ఎంతగానో అలరించిన మీనా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన మీనా, తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ అన్నీ భాషల్లోనూ సత్తా చాటారు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి స్టార్ హీరోల సరసన నటించిన స్టార్ స్టేటస్ అందుకుంది. వైవాహిక జీవితం తర్వాత కూడా సినిమాలను విడిచిపెట్టని మీనా కుటుంబాన్ని, కెరీర్‌ని చక్కగా బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగారు. అయితే భర్త మరణంతో ఆమె జీవితంలో భారీ లోటు ఏర్పడింది. అప్పటి నుంచి ఆమె తన కుమార్తెతోనే సంతోషకర జీవితం గడుపుతుంది.వ్యక్తిగతంగా ఎన్ని కష్టాలు ఎదురైన కూడా కెమెరా ముందుకొచ్చే సమయంలో మాత్రం చిరునవ్వుతో అభిమానులను అలరిస్తూనే ఉన్నారు. భర్త మరణించిన తర్వాత మీనా రెండో పెళ్లి చేసుకుంటారనే ప్రచారం చాలా కాలంగా సోషల్ మీడియాలో నడుస్తూనే ఉంది. ఎవరు విడాకులు తీసుకున్నా, ఎవరి వ్యక్తిగత జీవితం మారినా దానికి మీనానే కారణం అని వార్తలు రావడం ఆమెను అసహనానికి గురిచేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఈ రూమర్లు పీక్స్‌కి చేరడంతో, మీనా స్వయంగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నేను నా పాపతో ఎంతో సంతోషంగా ఉన్నాను. నా పెళ్లి గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలు. ఏ హీరో విడాకులు తీసుకున్నా అతనితో నా పెళ్లి అంటూ రాస్తున్నారు. ఇవన్నీ తప్పు. నేను ఇప్పుడు దృష్టి పెట్టింది నా కెరీర్‌పైనే.మీనా ఇటీవల మలయాళం దృశ్యం 3 షూటింగ్‌లో పాల్గొంది. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం ఆన్‌సెట్స్‌లో ఉంది. అలాగే తమిళంలో మూకుత్తి అమ్మన్ 2, రౌడీ బేబి వంటి ప్రాజెక్టుల్లో కూడా ఆమె నటిస్తున్నారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన దృశ్యంలోనూ మీనా ముఖ్యపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. దృశ్యం 3 తెలుగు వెర్షన్‌లో కూడా ఆమెకు అవకాశం ఉండే అవకాశం ఉంది. తాను ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటున్నారో కూడా మీనా వెల్లడించారు. పాప పుట్టిన రెండేళ్లకే దృశ్యం కోసం అడిగారు. అప్పుడు చేయలేకపోయా. కొన్ని రోజుల తర్వాత కథ నచ్చుడంతో ఒకే అన్నా. ఇప్పటికీ కంటెంట్ బాగుంటేనే చేస్తాను. పాత్రలో సంతృప్తి లేకపోతే నో చెబుతాను అని మీనా పేర్కొంది.





## పరిస్థితి దారుణంగా మారుతోంది.. ఢిల్లీ వాయు కాలుష్యంపై కృతి సనన్ ఆందోళన

బాలీవుడ్ నటి కృతి సనన్ ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఢిల్లీ ఎలా ఉండేదో తనకు తెలుసని కానీ ఇప్పుడు పరిస్థితి దారుణంగా మారుతోందని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు. కృతి కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'తేరే ఇష్క్ మే'ఈ సినిమాలో ధనుష్ కథానాయికుడిగా నటిస్తుండగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించగా.ఈ వేడుకలో కృతి మాట్లాడుతూ.. ఢిల్లీలో కాలుష్యంపై స్పందించింది."ఢిల్లీలో వాయు కాలుష్యం దారుణంగా మారుతోంది. ప్రస్తుతం ఉన్నదాని కంటే మరింత దారుణంగా మారబోతుంది. నేను ఢిల్లీ వాసినే. గతంలో ఇక్కడి పరిస్థితి ఎలా ఉండేదో నాకు తెలుసు, ఇప్పుడు అది మరింత దిగజారిపోతోంది. దీనిని అడ్డుకోవడానికి తక్షణమే ఏదైనా చేయాలి. లేకపోతే మనం పక్కపక్కనే నిలబడ్డా కూడా పొగ మంచు, ధూళి కారణంగా ఒకరినొకరు చూసుకోలేని పరిస్థితికి చేరుకుంటాం". అంటూ కృతి చెప్పుకొచ్చింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.